గాహన కల్పించనున్నామన్నారు.

# అవగాహనతోనే కేన్సర్ నివారణ



**మాట్లాడుతున్న వీసీ రామ్‌జీ**

ఎచ్చెర్ల, ఏప్రిల్ 18: వ్యాధి లక్ష ణాలు గుర్తించి సరైన అవగాహ నతో వైద్యుల సూచనల మేరకు చికిత్స చేయించుకుంటే కేన్సర్ వ్యాధిని కూడా నివారించవచ్చునని అంబేద్కర్ వర్శిటీ వైస్ చాన్సలర్ కె.రామ్‌జీ అన్నారు. హైదరాబాద్, చెన్నై నగరాలకు చెందిన ధాత్రి బ్లడ్ డోనర్ అనే సంస్థ రక్తకేన్సర్‌పై బుధవారం వర్శిటీలో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈకార్యక్రమంలో వీసీ మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లోని అనేక మంది ఈ వ్యాధి లక్షణాలు తెలి యక మృత్యువాత పడుతున్నారన్నారు. ధాత్రి ప్రతినిధి కె.శ్రీనివాస్ మాట్లాడుతూ 2009లో సంస్థను ప్రారంభించి రక్తనమూనాలపై పరిశోధన నిర్వహించామన్నారు. 1000మందిలో ఒకరికి మాత్రమేరక్తమార్పిడికి సాధ్యమన్నారు. రక్తనమూనాను జన్యుపరమైన అంశాలు నిర్ధారిస్తాయన్నారు. ఈకార్యక్రమంలో డీన్ టి.కామరాజు, డాక్టర్ సుజాత, సంధ్యారాణి తదితరులు ఉన్నారు.